దసరాకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-విజయనగరంకోట

దసరా, విజయనగరం పైడితల్లి అమ్మవారి పండగ నేపథ్యంలో విజయవాడ, హైదరాబాద్‌కు విజయనగరం నుంచి ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడుపుతుందని ప్రజారవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 19, 20తేదీల్లో విజయనగరం నుండి హైదరాబాదుకు సాయంత్రం 4గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. 20, 21 తేదీలలో హైదరాబాదు నుండి విజయనగరానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్వీసులకు apsrtconline.in వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. ప్రయాణికులు రెండువైపులా ఒకేసారి టికెట్ బుక్ చేసుకుంటే ఛార్జీలలో 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. విజయదశమి సందర్భంగా భక్తులు కోరుకునేలా విజయవాడకు ప్రత్యేక బస్సులు అద్దె ప్రాతిపదికన ఇస్తామని తెలిపారు. సాధారణ ఛార్జీలతో విశాఖపట్నం నుండి విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి, ఎస్ కోట మార్గంలో అదనపు బస్సులు నడపనున్నట్లు చెప్పారు.

ఇకెవైసి @ 93 శాతం

15 నుంచి సామాజిక తనిఖీలు ● 25న తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రైతుల ఇకెవైసి నమోదు ప్రక్రియ 93శాతానికి చేరింది. ఈనెల 13వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం నిర్దేశించింది. 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు గ్రామ సభల ద్వారా సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారు. అనంతరం 23 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. 25న తుదిజాబితా వెలువడనుంది. వీలైనంత వరకు రేపటి (13వ తేదీ)లోపు ఇకెవైసి నమోదు పూర్తిచేసేందుకు, అప్పటికీ మిగిలిపోయినవి సామాజిక తనిఖీల గడువులోపు పూర్తి చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పథకాలు పొందాలంటే ఇకెవైసి తప్పనిసరి. ఇకెవైసి చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలకు సంబంధించి పంటల బీమా, పంటల కొనుగోలు, సున్నావడ్డీ పంట రుణాలు, కౌలు రుణాలు, ప్రకృతి వైపరీత్యాలు వల్ల సంభవించిన పంట నష్టం గణన ఇకెవైసి అత్యంత కీలకంగా పరిగణిస్తారు. ఇకెవైసి ఉంటే తప్ప పథకాలేవీ వర్తించే పరిస్థితి లేదు. జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వులు, జీడిమామిడి తదితర అన్ని పంటలకు కలుపుకుని 2,11,664 మంది రైతులు 3,56,832 ఎకరాల్లో సాగు చేశారు. వీరిలో 1,90,621 మంది (93శాతం) ఇప్పటి వరకు ఇకెవైసి నమోదు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. వారి పరిధిలో 3,30,060 ఎకరాల సాగు విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. మిగిలిన 26,772 ఎకరాల పరిధిలోని 21,043 మంది (7శాతం) రైతులు సమీపంలోని ఆర్‌బికెల్లో ఇకెవైసి నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. స్థానికంగా అందుబాటులో లేని రైతులు కూడా తమ సెల్‌ఫోన్లు ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఆ వివరాలను ఆర్‌బికే సిబ్బంది ద్వారా తెలుసుకోవాలని చెబుతున్నారు. 25న తుదిజాబితా విడుదలైన తరువాత ఇకెవైసి చేయించుకోవడం బహుశా సాధ్యం కాకపోవచ్చు. ఈ నేపథ్యంలో రైతులు మేల్కోవాల్సివుంది.

రైతు ఇకెవైసి చేస్తున్న ఆర్‌బికె సిబ్బంది

జిల్లాలో పంటల వారీ ఇకెవైసి చేసుకున్న రైతుల వివరాలు

పంటపేరు	రైతులు	విస్తీర్ణం ఎకరాల్లో	ఇకెవైసి చేసుకున్న రైతులు	ఇకెవైసి విస్తీర్ణం ఎకరాల్లో	శాతం	ఇంకా ఇకెవైసి చేయాల్సిన రైతులు	విస్తీర్ణం ఎకరాల్లో
వరి	1,75,398	2,30,065	1,58,957	2,16,277	94	16,441	13788
మొక్కజొన్న	21,089	19,420	19,153	17,814	92	1936	1607
పత్తి	4335	4035	4102	3789	94	233	246
నువ్వులు	4691	3049	4455	1901	95	236	1148
జీడి మామిడి	13,269	20,503	11,772	17,859	87	1497	2644
అన్ని పంటలు	2,11,664	3,56,832	1,90,621	3,30,060	93	21,043	26772

పేదల సొంతింటి కల సాకారం

ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలి

నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పేదల కోసం పట్టణంలోని ఐటిఐ కాలనీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు చేశారు.

కాకినాడ జిల్లా సామర్లకోటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, ఇక్కడ ఐటిఐ కాలనీవద్ద నిర్మించిన జగనన్న కాలనీలో జిల్లా స్థాయి గహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వార్డుకు, గ్రామానికి ఒకటి,రెండు ఇల్లు మంజూరు చేస్తే వైసిపి హయాంలో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 10,964 ఇళ్లు మంజూరు చేస్తే 6415 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గం రాజుల 15ఏళ్ల పాలనలో అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, కాలువలు, విద్యుత్, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో తాగునీరు సంపూర్ణంగా అందించేందుకు జలజీవన్ మిషన్ పథకంతో ఇంటింటి కుళాయిలు వేస్తున్నామన్నారు. పట్టణంలో ఇంటింటి కుళాయిలు వేసేందుకు సువర్ణముఖి నది నుంచి మున్సిపాలిటీకి నీరందించేందుకు మంచినీటి పథకానికి రూ.93.62కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల ఇళ్లు మంజూరు చేస్తే ఐదు లక్షల ఇళ్లు పూర్తి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇంటి వద్దకే వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంగవైకల్యం లేకుండా పిల్లలకు జన్మనిచ్చే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా స్కాన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఆర్‌డిఒ పి.శేషశైలజ, హౌసింగ్ పీడీ వి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



నూతన గృహ ప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి, కలెక్టర్ నాగలక్ష్మి, తదితరులు

మౌలిక సౌకర్యాలు లేకుండా ఎలా నివశిస్తారు ?

జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు లేకుండా గహ ప్రవేశాలు చేస్తే పేదలు ఎలా నివసిస్తారని ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌ను జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి, జిల్లా నాయకులు గురాన అయ్యలు, టిడిపి పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్ ప్రశ్నించారు. జగనన్న ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలకు వచ్చిన ఎంపీని మౌలిక సౌకర్యాలపై ప్రశ్నించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, కాలువలు, తాగునీరు లేకుండా జీవించడం సాధ్యమా అని ప్రశ్నించారు. తక్షణమే మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన ప్రభుత్వం పని చేస్తుందని, దశలు వారీగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఎంపీ బెల్లాన అన్నారు.

ఎమ్‌పిని ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు

జనసేన కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గృహ ప్రవేశాలకు వచ్చిన ఎంపీ బెల్లానను నిలదీసేందుకు వెళ్తున్న జనసైనికులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులను తప్పించుకుని పరుగులు తీసినప్పటికి పోలీసులు అడ్డుకున్నారు. డిఎస్‌పి పి.శ్రీధర్ జోక్యం చేసుకుని ఎంపీ బెల్లానతో మాట్లాడిస్తామని చెప్పడంతో జనసేన కార్యకర్తలు శాంతించారు.

బొబ్బిలి వీణకు అరుదైన గౌరవం

- వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డుకు ఎంపిక
- హస్త కళాకారులతో కమిటీ సభ్యుల ముఖాముఖి

ప్రజాశక్తి-విజయనగరం

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ క్రింద అవార్డుకు బొబ్బిలి వీణ నామినేట్ అయినందున ఇన్వెస్ట్ ఇండియా టీం వెరిఫి కేషన్ టీమ్ గురువారం గొల్లపల్లి గ్రామంలో పర్యటించింది. వీణలను తయారు చేసే హస్త కళాకారులతో జె.సి మయూర్ అశోక్, సభ్యులు రవిన్ చరియన్, సమీర ముఖాముఖి చర్చించారు. వీణల తయారీ వలన ఎంత ఆదాయం పొందుతున్నారు, ఉపాధి ఎలా ఉందని ప్రశ్నించారు. హస్త కళాకారుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ వీణల తయారీకి పనస ఏక కర్రను వినియోగిస్తామని తెలిపారు. పెద్ద వీణ తయారీకి ఒక నెల రోజులు పడుతుందని, లక్కతో పాలిషింగ్ చేస్తామని, 15 వేలు రూపాయల వరకు వస్తుందని తెలిపారు. చిన్న వీణల తయారీకి 10 వేల వరకు వస్తుందన్నారు. వంశ పారంపర్యంగా వస్తున్న కళ కావునా నిలబెడుతూ వస్తున్నామని, తగిన ప్రోత్సాహం, యంత్ర పరికరాలు సమకూరిస్తే కొనసాగిస్తామని వివరించారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ వీణల తయారీకి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తామని, ఆకర్షణీ యంగా తయారు చేసిన వాటికి మార్కెటింగ్ కు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత అధికారి మురళీ కృష్ణ, చేనేత అభివృద్ధి అధికారి వసంత తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలివీణ తయారీదారులతో మాట్లాడుతున్న జెసి మయూర్‌అశోక్, కమిటీ సభ్యులు

క్రీడలతో మంచి భవిష్యత్తు

సెట్విజ్ సిఇఒ రాంగోపాల్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

క్రీడల ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని సెట్విజ్‌సిఇఒ రాంగోపాల్ తెలిపారు. గురువారం స్థానిక విజ్జీ స్టేడియంలో 10వ సీనియర్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు అండర్-23 విభాగాల్లో జిల్లా స్థాయి జట్లు ఎంపిక జరిగింది. పోటీలను ప్రారంభించిన సెట్విజ్‌సిఇఒ మాట్లాడుతూ ఫెన్సింగ్ ఒలిపింక్ క్రీడలు అత్యంత కీలకమైనవి అన్నారు. ఈ క్రీడ ద్వారా అనేక మంది క్రీడా కోటాలో విద్య ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. విజయనగరం జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించి విజయనగరం ఖ్యాతిని పెంపొందించాలని కోరారు.

ఫెన్సింగ్ ముఖ్య శిక్షకులు డి.వి.చారి మాట్లాడుతూ ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 80 మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. ఈ నెల 14,15 కాకినాడలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఈ జిల్లా టీముకు కోచ్‌లుగా అనిల్ కుమార్ శర్మ, వెంకటేశ్ , మేనేజర్‌గా దాలిరాజు వ్యవహరిస్తారని తెలిపారు.

ఫెన్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న సెట్విజ్ సిఇఒ రాంగోపాల్

అది అసత్య ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం

ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్ల జీతం పెంచుతున్నట్లు ఇటీవల ఎలక్ట్రానిక్‌మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు వాస్తవం కాదని డ్వామా పీడీ ఉమా పరమేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల గ్రేడ్ ఫిక్సేషన్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయడం, సిబ్బందికి రూ.10లక్షలు గ్రూప్ ఇన్సూరెన్సు చెల్లించడం, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయాన్ని విశాఖ తరలిస్తున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని తెలిపారు. ఈ వదంతులను సిబ్బంది నమ్మవద్దనిపేర్కొన్నారు.

14న కేంద్రమంత్రి నారాయణస్వామి పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత(సోషల్ జస్టిస్ అండ్ ఎంపోర్మెంట్) శాఖ సహాయ మంత్రి ఎ. నారాయణస్వామి ఈ నెల 14న జిల్లాకు రానున్నారు. ఉదయం 10 గంటలకు విజయనగరం చేరుకొని కొత్తవలస మండలం మంగళపాలెం గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ 25 వ వార్షికోత్సవం లో పాల్గొంటారు. 11 గంటలకు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అదిప్ పథకం కింద వికలాంగులకు ఉపకరణాలను పంపిణీ చేస్తారు. 3 గంటలకు విజయనగరం నుండి బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారు.

నేడు మంత్రి బొత్స రాక

ప్రజాశక్తి-విజయనగరం :

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మధురవాడలో బయలుదేరి విజయనగరంలో తన నివాసానికి చేరుకుంటారు. జిల్లాలో ఏర్పాటయ్యే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశకి-విజయనగరం టౌన్

అండర్ 19 విభాగంలో బేస్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్, ఫెన్సింగ్, చెస్‌పోటీలు గురువారం ఉత్సాహంగా జరిగాయి. స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారని అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి పివిఎల్‌ఎన్ కృష్ణ తెలిపారు. రాష్ట్ర పోటీలకు జిల్లా జట్లను పంపిస్తామని తెలిపారు.

యోగా పోటీలకు కంటోన్మెంట్ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 19 జిల్లాస్థాయి యోగా పోటీలలో కంటోన్మెంట్ నగరపాలక ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ఎస్‌కె ఇమ్రాన్, పి. చైతన్య ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 28 నుంచి 30వరకు పశ్చిమ గోదావరి జిల్లాలోని వీరవాసరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగనునన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్‌ఎం ఎం.కాంచన తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దిన యోగా టీచర్ ఆర్. జ్యోతిని అభినందించారు. విద్యార్థులు ఎంపిక పట్ల ఉపాధ్యాయసిబ్బంది, పీడీ శేఖర్, పిఇటి ప్రమీలాదేవి హర్షంవ్యక్తం చేశారు.

బెదిరింపులను సహించబోం

కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసన

ప్రజాశక్తి-విజయనగరం

జర్నలిస్టులపై దాడులను, బెదిరింపులను సహించబోమని జర్నలిస్టులు హెచ్చరించారు. రెండు రోజుల క్రితం టిడిపిపై విశ్లేషణాత్మక కథనం రాసిన ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ బిజిఆర్ పాత్రోను టిడిపి నాయకులు బెదిరించడాన్ని నిరసిస్తూ గురువారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. అనంతరం ఎస్‌పి కార్యాలయానికి వెళ్లి ఎఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఇటీవల కాలంలో పలువురు రాజకీయపార్టీ నాయకులు, కార్యకర్తలు దౌర్జన్యానికి, దాడికి పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని తెలిపారు. టిడిపిపై కథనం రాసిన స్టాఫ్ రిపోర్టర్‌పై టిడిపికి చెందిన భరత్, గంటా రవి తో పాటు మరో టిడిపి కార్యకర్త దౌర్జన్యానికి దిగారని తెలిపారు. టిడిపికి వ్యతిరేకంగా వార్తలు వస్తే చూస్తూ ఊరుకోమని, అంతు చూస్తామంటూ హెచ్చరించారని వివరించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మరికొద్ది నెలల్లో రాష్ట్రంలో జరిగనున్న ఎన్నికల నేపథ్యంలో జర్నలిస్టులపై మరిన్ని దాడులు జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుందని, కాబట్టి జర్నలిస్టులపై దాడులు జరగకుండా రక్షణ కల్పించి, దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై తమ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టుల ప్రతినిధులు కె.రమేష్‌నాయుడు, జి.కోటేశ్వరరావు, ఎంఎంఎల్ నాయుడు, ఎ.సత్యనారాయణ, పి.అప్పారావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

కౌశల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజ్ఞాన భారతి, ఆప్ క్యాస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఏటా నిర్వహించే క్విజ్ కార్యక్రమం కౌశల్ 2023 పోస్టర్‌ను డిఇఒ బి.లింగేశ్వర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్తల గురించి స్వదేశీయ సైన్స్ ఆవిష్కరణలు మన భారతదేశ ప్రగతిని తెలుసుకోవడానికి కౌశల్ ఒక చక్కటి వేదిక అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి స్కూల్ నుండి 8, 9,10 తరగతి విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కౌశల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డి. చంద్రశేఖర్ జిల్లా కోఆర్డినేటర్ టి.రాజేష్ జిల్లా జాయింట్ కోఆర్డినేటర్ జి.సన్యాసినాయుడు, కౌశల్ జిల్లా సభ్యులు శివాజీ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ లింగేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ నుంచి పుట్టిందే వైసిపి

బిజెపి జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం కోట

కాంగ్రెస్ వేరు నుంచి పుట్టిందే వైసిపి అని బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం వైసిపి నాయకులు, మంత్రులు అంబటి రాంబాబు, సజ్జల రామకృష్ణ బిజెపి ఎపి అధ్యక్షులు పురందేశ్వరిని వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. వైసిపి కాంగ్రెస్ నుంచి వచ్చింది గాని టిడిపి నుంచి వచ్చింది కాదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం అక్రమాలపై సిబిఐ విచారణకు కేంద్రానికి లేఖ రాసిన ఏకైక వ్యక్తి పురందేశ్వరి అని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు మద్య నిషేధం చేస్తానంటూ ప్రజల మధ్యకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మద్యాన్ని విచ్చలవిడి చేస్తూ వీధికి ఒక బెల్ట్ షాపులు తయారు చేశారని అన్నారు. మద్యం కుంభకోణంపై సిబిఐతో దర్యాప్తు జరిపించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత నిందలు వేస్తారా నిజాన్ని తొక్కలని చూస్తే ఉద్యమం తప్పదని అన్నారు. సమావేశంలో బిజెపి మాజీ జిల్లాఅధ్యక్షులు బాబిరెడ్డి శివారెడ్డి, స్వచ్ఛభారత్ కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు, బి. శ్రీనివాసరావు, ఎ.రామకృష్ణ,రాజేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

బిసి కులగణనను ప్రజల్లోకి తీసుకెళ్తాం

డిసిసి అధ్యక్షులు సతీష్‌కుమార్

ప్రజాశక్తి-విజయనగరం కోట

బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ స్థితి గతులను మార్చే బిసి కుల గణన చేపట్టాలని కోరుతూ ప్రజల్లోకి తీసుకెళ్తామని డిసిసి అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ బిసి కుల గణనను స్వాగతిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కుల గణన ద్వారా సమాజంలోని అన్ని కులాలకు, ముఖ్యంగా బిసి, ఎస్‌సి,ఎస్‌టి మైనారిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. కేవలం కాంగ్రెస్ మాత్రమే కుల ఆధారిత జన గణన కావాలని డిమాండ్ చేయడమే కాకుండా, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని జిల్లాలో గ్రామస్థాయి వరకు ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నవారు.

పేదలకు వైద్యసేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పేదలకు వైద్య సేవలందించడమే లక్ష్యంగా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని స్థానిక సాయి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి తెలిపారు. గురువారం సాయి ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా 98వ పుట్టినరోజు సంధర్భంగా ఈ ఏడాది 98 ఉచిత ఆపరేషన్లు చెయ్యడానికి నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం కోదాడ పట్టణానికిచెందిన మందవ నిఖిల్ అనే యువకునికి ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ సతీష్ విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారని తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఈ ఆపరేషన్ కు ఖర్చు అవుతుందని, అయినప్పటికీ ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. 98 ఉచిత ఆపరేషన్లు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, ఇప్పటికే అర్హులైన వారు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, మరో 2 నెలల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. ఇఎన్ టి వైద్యులు సతీష్ మాట్లాడుతూ ముక్కు లోపల దూలాన్ని సరిచేసే సెప్టోప్లాస్టీ, రైనోప్లాస్టీ అనే రెండు అపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. సమావేశంలో ఆసుపత్రి ఎమ్‌డి ఎ.లక్ష్మి, డాక్టర్ అక్కెన బాలనాగశ్రీకర్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. అమ్మవారికి చల్లదనాల సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం డక్కిన వీధి, ప్రాంతాలలో జరిగిన చల్లదనాలు సమర్పించే ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బవిరెడ్డి సతీష్ మాట్లాడుతూ ప్రతిఏటా పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా మూడురోజుల పాటు చల్లదన కార్యక్రమాలు చేపడతామన్నారు. తమ ప్రాంతం నుంచి ఘటాలను ప్రదర్శిస్తూ ఊరేగింపుగా వెళ్లి తొలిరోజు మరిడమ్మ,నూకాలమ్మ, రెండో రోజు పైడితల్లమ్మ, మూడవరోజు ముత్యాలమ్మ అమ్మవారలకు ఘటాలను సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో రామేశ్వరపు రామారావు, జాడే తులసిరావు, అంబల్ల శివకుమార్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

రంగరాయపురంలో ఎంఐజి లేఅవుట్

ప్రజాశక్తి-బొబ్బిలి

పట్టణ సమీపంలోని రంగరాయపురం వద్ద ఎంఐజి లేఅవుట్ ఏర్పాటు చేయనున్నట్లు జెసి మయూర్ అశోక్ తెలిపారు. గురువారం బొబ్బిలి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే లేఅవుట్ కోసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామన్నారు.

మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు

ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు

ప్రజాశక్తి-రామభద్రపురం

మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వెటర్నరీ సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. గురువారం మండలంలోని నాయుడువలసలో పశువుల్లో పునరుత్పత్తి ఫలదీకరణ మెగా వైద్య శిబిరాన్ని గరివిడి వెటర్నరీ సైన్స్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ జెడి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా శిబిరం రైతన్నలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు సరస్వతి, రామారావు, సర్పంచ్ లక్ష్మి, వెటర్నరీ డిడి నీలయ్య, కాలేజ్ అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు, ఎడి లాభాల విష్ణు, హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ ఇన్ కనస్ట్రక్షన్‌పై సెమినార్

ప్రజాశక్తి-విజయనగరం

సీతం ఇంజినీరింగ్ కళాశాలలో 'ఇన్నోవేషన్ ఇన్ కనస్ట్రక్షన్' అనే అంశంపై గురువారం సెమినార్ నిర్వహించారు. విశాఖకు చెందిన మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, డిజైనర్, ట్రైనర్ సి హెచ్ కామేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నిర్మాణ రంగంలో బిఐయమ్, ఈటాబ్స్ వంటి సాఫ్ట్‌వేర్‌ల ప్రాముఖ్యత, సరికొత్త ఫీచర్లు, మెరుగుదల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి నూతన నైపుణ్యాలను నేర్చుకుని వృద్ధిలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవి కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇవిఎం గోదాంని పరిశీలిస్తున్న ఎస్‌డిసి సూర్యనారాయణ

ఇవిఎం గోదాం పరిశీలన

ప్రజాశక్తి-నెల్లిమర్ల

స్థానిక ఇవిఎం గోదాంని గురువారం కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఆర్.వి.సూర్యనారాయణ పరిశీలించారు. ఓటింగ్ యంత్రాలు పటిష్టంగా భద్రపర్చాలని, వీటిని రాజకీయ పక్షాల సమక్షంలో తనిఖీ చేసి రాబోయే ఎన్నికల్లో వినియోగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన యువకులతో కోచ్ శ్రీనివాసరావు

ఆర్మీ ఉద్యోగాలకు 10 మంది ఎంపిక

ప్రజాశక్తి-బొబ్బిలి

ఆర్మీ ఉద్యోగాలకు వీర బొబ్బిలి క్రీడా మైదానంలో ఉచిత శిక్షణ పొందిన 10 మంది యువకులు ఎంపికయ్యారు. ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను కోచ్ శ్రీనివాసరావు అభినందించారు. పట్టుదల, లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చునని కోచ్ శ్రీనివాసరావు అన్నారు. శారీరక దారుఢ్యంపై యువత దృష్టి సారిస్తే ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు.

టిడిపి ఇచ్ఛాపురం పరిశీలకులుగా రవిశేఖర్

ప్రజాశక్తి-నెల్లిమర్ల

టిడిపి ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిశీలకులుగా జిల్లా సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్ నియమితులయ్యారు. గురువారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు.. రవిశేఖర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సువ్వాడ రవిశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులు అచ్చెన్నాయుడికి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

స.హ చట్టం.. సామాన్యుడికి వజ్రాయుధం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

సమాచార హక్కు చట్టం సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదని స.హ చట్టం అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఎల్లపు సన్యాసిరావు అన్నారు. స్థానిక వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మజ్జి భాస్కరరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.శ్రీనివాసరావు, వార్డు సభ్యులు సిహెచ్ శేషగిరిరావు పాల్గొన్నారు.

70 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌టిసి డిపోలో డిపో మేనేజర్ కె.రమేష్ అధ్యక్షతన ఎల్.బి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కె.రమేష్ మాట్లాడుతూ శిబిరంలో ఆర్‌టిసి సిబ్బంది, కుటుంబ సభ్యులు మొత్తం 70 మందికి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఇద్దరిని ఆస్పత్రికి రిఫర్ చేశారన్నారు. కార్యక్రమంలో టీం కోఆర్డినేటర్ సర్వశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి పట్టణంలో పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో చైన్ స్నాచింగ్ జరిగింది. పట్టణంలోని గురువారం ఉదయం ఎల్ఐసి భవనం సమీపంలో ఇంటి ముందు జి.సింహాచలం అనే మహిళ ముగ్గు వేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును తెంచుకుని పారిపోయాడు. ఈ క్రమంలో ఆమె కింద పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు బాధిత మహిళ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసు స్టేషన్ సమీపంలో చైన్‌స్నాచింగ్ జరగడంతో పట్టణంలో పోలీసుల వైఫల్యంపై తీవ్ర చర్చ జరుగుతుంది. చోరీలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య సంరక్షణే జెఎఎస్ లక్ష్యం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ప్రజారోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం శృంగవరపుకోట పంచాయతీ పరిధిలోని సీతంపేటలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వేర్వేరుగా సందర్శించారు. అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు, మందుల గురించి వైద్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఏడాది క్రితం విద్యుదాఘాతంతో మరణించిన కొర్రయి హేమంత్ తల్లి లక్ష్మికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎమ్మెల్యే రూ.లక్షను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్స్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఉపసర్పంచ్ మోపాడ కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రెహమాన్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకట్రావు, తలారి సర్పంచ్ అనంత, సీతంపేట ఎంపిటిసి సరిత నాగలక్ష్మి, నాయకులు చింతల నారాయణమూర్తి, చిప్పాడ వెంకటరమణ స్వామి, ఎంపిడిఒ శేషుబాబు, తహశీల్దార్ శ్రీనివాస్, ఇఒ కన్నబాబు పాల్గొన్నారు.

వేపాడ.. ఐసిడిఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి సత్యవంతుడు

కొత్తవలస : మండలంలోని దెందేరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, దెందేరు సర్పంచ్ రమణ, వైస్ సర్పంచ్ ముసలినాయుడు, సంతపాలెం సర్పంచ్ చాముండేశ్వరి, ఎంపిటిసి వెలగల రమణ, సర్పంచులు వి.వెంకటరమణ, ఈశ్వరరావు, నాయకులు మేలాస్త్రి అప్పారావు, మాజీ సర్పంచ్ దారపు చిన్నయ్య, సచివాలయ కన్వీనర్ శ్రీను పాల్గొన్నారు.

శృంగవరపుకోట.. సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

తెర్లాం : మండలంలోని సుందరాడలో సర్పంచ్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్నకుమార్, ఇఒపిఆర్‌డి నీలిమ, ఎంఇఒ పాపారావు, వైద్యులు మాధవి, శ్రీనివాస్, దివ్యభారతి సౌజన్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని కొంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమాన్ని ఎంపిపి డి.సత్యవంతుడు ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని, ఐసిడిఎస్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.అరుణ, స్వప్న, తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో సర్వనాశనం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

జగన్ ప్రభుత్వంలో నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విమర్శించారు. ఎస్.కోట పట్టణంలో 'మీతోనే మేము.. భవిష్యత్తుకు గ్యారంటీ' కరపత్రాలను గురువారం ఆమె ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, పెదగాడ రాజు, కాపుగంటి వాసు, మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి నానిగిరీ రమణాజీ, వాకాడ బాలు పాల్గొన్నారు.

డెంకాడ.. కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు బంగార్రాజు, కంది చంద్రశేఖర్

డెంకాడ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మండలంలోని రఘుమండ గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని గురువారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు పల్లె భాస్కరరావు, పి.ఎస్.విద్యాసాగర్ నాయుడు, నాయకులు చీకటి సుహాసిని, పిల్లా రాజశేఖర్, ఎంపిటిసి పిల్లా ముసలినాయుడు, పిల్లా సూరిబాబు, పిల్లా రామారావు, పోతన అప్పలరాజు, పిల్లా రాంబాబు, పిల్లా శ్రీను, బంగారినాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

సక్రమంగా పనిచేయకుంటే వేటు తప్పదు

పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వేపాడ

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగనన్న ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ వేటు తప్పదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు.. పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గృహనిర్మాణాలపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో ఇళ్ల నిర్మాణాల ప్రగతి, ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. మండలంలో అత్యధికంగా ఇళ్ల నిర్మాణం చేపట్టిన బొద్దాం గ్రామంలో రెండు మూడు రోజుల్లో ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వివి చినరామునాయుడు, ఎంపిపి డి.సత్యవంతుడు, జెడ్‌పిటిసి ఎస్.అప్పలనాయుడు, వైసిపి మండల అధ్యక్షులు ఎం.జగ్గుబాబు, తహశీల్దార్ కె.ప్రసన్న కుమార్, ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్, హౌసింగ్ ఎఇ అప్పలనాయుడు, డిప్యూటీ తహశీల్దార్ సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వీలుపర్తిలో గడపగడపకు..

మండలంలో వీలుపర్తి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నవి, లేనివి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోకాడ సత్యంనాయుడు, నాయకులు ఎం.సత్యనారాయణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్.వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ప్రతిఒక్కరూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని సెంచూరియన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తెలిపారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కాలంలో చిన్న వయస్సులోనే దృష్టిలోపం ఏర్పడుతుందన్నారు. మొబైల్, ల్యాప్‌టాప్, కంప్యూటర్లతో ఎక్కువ పని చేయడం వల్ల కళ్లు పొడి బారడం, దృష్టి లోపాలు కలుగుతున్నాయన్నారు. పచ్చి ఆకుకూరలు, పండ్లు, కూరగాయల రసాలను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు మాట్లాడుతూ క్యారెట్లు, బీట్‌రూట్, యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వివరించారు. అనంతరం విభాగాధిపతి శ్రావణి, మహేష్ భగత్ తదితరులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ రమణారావు, దినేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిజిస్ట్రార్ పల్లవి

సెంచూరియన్‌లో డ్యూయల్ డిగ్రీ

సెంచూరియన్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులకు డ్యూయల్ డిగ్రీకి అవకాశం ఉందని రిజిస్ట్రార్ పల్లవి తెలిపారు. ఇక్కడ బిటెక్‌తోపాటు ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ నుంచి ఎంటెక్ పట్టా పొందే అవకాశం ఉందన్నారు.

జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, సిఐటియు నాయకులు

కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటం

సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మూర్తినాయుడు

ప్రజాశక్తి-రేగిడి

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామ్మూర్తినాయుడు కోరారు. గురువారం సంకిలి ఇఐడి ప్యారి షుగర్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో కార్మిక హక్కుల కోసం యూనియన్ నిరంతరం పనిచేస్తుందని వెల్లడించారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై యూనియన్ అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు.

భవిష్యత్తులో ఇఐడి కార్మికులకు మెరుగైన జీతాలు, సౌకర్యాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, సతీష్ శ్రీనివాసరావు, విఆర్‌సి నాయుడు, సురేష్, రాంబాబు, దాలినాయుడు, రాజేష్, వర్మ, సత్యనారాయణ, గోవిందు, వెంకటరమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మాట్లాడుతున్న నాబార్డు డిజిఎం నాగార్జున

ప్రజాశక్తి-నెల్లిమర్ల

సతివాడలో గురువారం గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డు డిజిఎం నాగార్జున మాట్లాడుతూ అందరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూములున్న రైతులు రుణాలు తీసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై కళా బృందంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపిటిసి రెడ్డి సత్యనారాయణ, ఎపిజివిబి సతివాడ బ్రాంచ్ మేనేజర్ కె.షణ్ముఖరావు, జిల్లా రీజనల్ అధికారులు కె.ప్రసాద్, సునీల్ వర్మ, ఎపిఎం ఎల్.సత్యనారాయణ, పిఎసిఎస్ సిఇఒ పంచాది సన్యాసప్పడు రైతులు పాల్గొన్నారు.

పారాది వంతెన నిర్మించాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

వేగావతి నదిపై పారాది వద్ద కొత్త వంతెన పనులు వెంటనే ప్రారంభించాలని పిసిసి సభ్యులు మువ్వల శ్రీనివాసరావు అధికారులను డిమాండ్ చేశారు. ఇటీవల కుంగిపోయిన పారాది వంతెన కింత సపోర్టులు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. కొన్ని ఆంక్షలతో వాహన రాకపోకలకు అనుమతినివ్వడం సంతోషమని ఆయన తెలిపారు. అధికారుల పర్యవేక్షణ, బ్రిడ్జి నిర్వహణ చేపట్టకపోవడం వల్లే శిథిలావస్థకు చేరిందన్నారు. వెంటనే కొత్త వంతెన పనులు ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కోరారు.

కుంగిన వంతెనను పరిశీలిస్తున్న మువ్వల శ్రీనివాసరావు

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు

పెరుమాళి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-తెర్లాం

మండలంలో పెరుమాళి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి వై.నందిని అండర్-17 రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీలో వై.నందిని యోగాలో సత్తా చాటింది. బుద్ధా యోగా ఫౌండేషన్‌కు చెందిన గేదెల జ్యోతి, జాన్సీ రాణి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నందిని శిక్షణ పొందినట్లు హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. నందినిని హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

బంగార్రాజు నిజాయితీ

7 తులాల బంగారం ఆభరణాలు పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి-రేగిడి

మండలంలోని ఉంగరాడమెట్టకు బోగి బంగార్రాజు తనకు దొరికిన ఏడు తులాల బంగారం ఆభరణాలను గురువారం పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. కొత్త చిలికానివలసకు చెందిన కర్రి శశిభూషణరావు జేబులో నుంచి బంగారం జారిపోయిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో ఉంగరాడమెట్టకు చెందిన బంగారురాజుకు ఏడు తులాల బంగారం దొరకడంతో పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు సమక్షంలో పోలీస్ స్టేషన్ వద్ద బంగారాన్ని శశిభూషణరావుకు అప్పగించారు. బంగార్రాజును ఎస్ఐ అభినందించారు.

దొరికిన బంగారాన్ని శశిభూషణరావుకు అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

FACOR ALLOYS LIMITED

Regd. Office : Shreeramnagar - 535 101, Garividi, Dist. Vizianagaram (A.P.) CIN: L27101AP2004PLC043252
WEBSITE : www.facoralloys.in PHONE : +91 8952 282029 FAX : +91 8952 282188 E-MAIL : facoralloys@falgroup.in

STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE, 2023

(₹ in Lakhs)

SR. NO.	PARTICULARS	STANDALONE				CONSOLIDATED			
		Quarter Ended			Year Ended	Quarter Ended			Year Ended
		30th June 2023	31st March 2023	30th June 2022	31st March 2023	30th June 2023	31st March 2023	30th June 2022	31st March 2023
		Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited
1	Total Income from operations	9,816.50	10,680.72	6,194.16	32,098.81	9,816.50	10,680.72	6,194.16	32,098.81
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(435.95)	662.95	242.80	262.57	(334.67)	706.19	238.61	290.29
3	Net Profit / (Loss) for the period (before Tax, after Exceptional and / or Extraordinary items)	(1,194.97)	266.00	245.50	1,595.28	(1,093.69)	(1,310.49)	241.31	3.27
4	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(895.30)	159.19	195.49	2,288.12	(794.02)	(1,417.30)	191.30	696.11
5	Total Comprehensive Income for the period [comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(891.62)	253.35	194.23	2,378.51	(790.34)	(552.35)	190.04	1,636.81
6	Equity Share Capital	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48
7	Other Equity (excluding Revaluation Reserve)#	—	—	—	—	—	—	—	—
8	Earnings per share (before extraordinary items) (of ₹ 1/- each) (not annualised) :								
	(a) Basic	(0.46)	0.08	0.10	1.17	(0.41)	(0.65)	0.10	0.43
	(b) Diluted	(0.46)	0.08	0.10	1.17	(0.41)	(0.65)	0.10	0.43

Other Equity (excluding Revaluation Reserve) for the year ended 31st March, 2023 is ₹16,893.07 lakhs for standalone and ₹16,940.01 lakhs for consolidated result.

NOTES : 1.The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015. The full format of the Quarterly Financial Results are available on the website of Stock Exchange at www.bseindia.com and on the Company's website www.facoralloys.in.
2. Previous period figures are regrouped/rearranged wherever necessary to facilitate comparison.

For FACOR ALLOYS LIMITED,
R. K. SARAF
CHAIRMAN & MANAGING DIRECTOR
(DIN : 00006102)

Place : New Delhi,
Date : 12th October, 2023

AAA